# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం




సంపుటి: 01 | సంచిక: 291 | హైదరాబాద్ | సోమవారం | 07-04-2025 | పేజీలు: 08

## రాముడు ఏం చేసినా ధర్మ రక్షణకోసం

సీతారాంబాగ్ ఆలయంలో గవర్నర్ కు ఘన స్వాగతం

సీతారాంబాగ్ ఆలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు

శంకరాచార్యుల ధర్మ పరిరక్షణ యాత్రను గుర్తు చేసిన గవర్నర్

మోడీ రాముని మార్గంలోనే దేశాభివృద్ధి దిశగా పయనం

ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



2



# రైతులంటే ఎందుకంత పగ

కాలువల భూ సేకరణకు నిధులే లేవు

కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్

ఉద్దేశపూర్వకంగా నీటి విడుదలను ఆలస్యం చేస్తున్న ప్రభుత్వం

రైతులపై ప్రేమతో కాదు, పగతో వ్యవహరిస్తోంది కాంగ్రెస్


కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ విమర్శలు

## జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ వేగవంతం చేయండి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖలో కీలక విజ్ఞప్తి

తెలంగాణలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులు భూసేకరణలో ఆలస్యం – కేంద్రం ఆందోళన

జాతీయ రహదారి ప్రాజెక్టులకు రాష్ట్ర సహకారం అవసరం : కిషన్ రెడ్డి



2

## తమిళ నాయకులు తమిళంలో సంతకం చేయడం లేదు..

భాషాభిమానం ఉంటే తమిళంలో సంతకం చేయాలన్న మోడీ..

సీఎం స్టాలిన్‌పై పరోక్షంగా విమర్శలు..



2

## మజ్లిస్ దేశద్రోహ పార్టీ.. బీజేపీ దేశభక్తి పార్టీ!

- కరీంనగర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించిన బండి సంజయ్
- కాంగ్రెస్ పాలన పూర్తిగా భ్రష్టుపట్టిందని విమర్శ
- ఆరు గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందని వ్యాఖ్య
- సీఎం రబ్బర్ స్టాంప్ లా మారిపోయారని విమర్శించిన కేంద్ర మంత్రి



2

## తెలంగాణ హక్కుల కోసం ఏఒక్క అవకాశాన్ని వదులుకోం

కృష్ణా జలాల వివాదంపై న్యాయపోరాటానికి సిద్ధమైన తెలంగాణ

న్యాయవాదుల బృందానికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి భరోసా

తెలంగాణ రైతుల న్యాయం కోసం బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్‌లో స్వయంగా హాజరు



2

## సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం

దొడ్డు బియ్యం కంటే సన్నబియ్యం మెరుగన్న లబ్ధిదారులు

ఉచిత విద్యుత్, గ్యాస్, బస్సుపై లబ్ధిదారుల స్పందన విన్న సీఎం

తులసమ్మతో సీఎం రేవంత్ ముచ్చట్లు



2

## మూవర్స్ అండ్ ప్యాకర్స్ ముసుగులో గంజాయి స్మగ్లింగ్

- ఒడిషా నుంచి హర్యానా వరకు గంజాయి స్మగ్లింగ్ ప్లాన్
- షామీర్పేట్ వద్ద పోలీసులు రూ. కోటి విలువైన గంజాయి స్వాధీనం



2

## సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ

తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, పర్యావరణ ప్రియులని ఉద్దేశించి బహిరంగ లేఖ

కంచి గచ్చిబౌలి, యూనివర్సిటీని కాపాడతామని కేటీఆర్ వెల్లడి

2




## కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన రాజ్యసభ సభ్యుడు

గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదు.

ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించిన రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య.



2



2

## హెజ్‌సీయూ తరలింపు అనాలోచిత నిర్ణయం..

హెజ్‌సీయూని తరలించడం అనేది ప్రభుత్వానికి సరికొత్త సమస్యలను తెచ్చిపెట్టే నిర్ణయం.

విద్యార్థి సంఘాలు, పర్యావరణ వేత్తలను జాతీయ స్థాయిలో చర్చలకు ఆహ్వానించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా?

బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.

ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
07.04.2025
సోమవారం | హైదరాబాద్

### రాముడు ఏం చేసినా
# ధర్మ రక్షణకోసం



- సీతారాంబాగ్ ఆలయంలో గవర్నర్ కు ఘన స్వాగతం
- సీతారాంబాగ్ ఆలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు
- శంకరాచార్యుల ధర్మ పరిరక్షణ యాత్రను గుర్తు చేసిన గవర్నర్
- మోడీ రాముని మార్గంలోనే దేశాభివృద్ధి దిశగా పయనం
- ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా గోషా మహల్ లోని సీతారాం బాగ్ ఆలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పూజరులు గవర్నర్ కు ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. ఆది గురు శంకరచార్య దేశానికి నాలుగు వైపుల ధర్మ పరిపరక్షణకు మఠాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. "ధర్మాన్ని ఎవరు రక్షిస్తారో వారిని ధర్మం రక్షిస్తుంది. రాముడు ఏం చేసినా ధర్మ రక్షణకోసం చేశాడు. భగవాన్ రామ్ ధర్మ స్థాపనకు మార్గదర్శకుడు. భారత దేశా సంస్కృతి.. సంప్రదాయాలకు రాముడు ఆదర్శం. ప్రతి పౌరుడు భగవాన్ శ్రీరామ్ ను ఆదర్శం తీసుకోవాలి. ఆయన మార్గంలో నడిచి దేశాభివృద్ధికి పాటు పడాలి. ప్రధాని మోడీ సబ్ కా సబ్ కా వికాస్ పేరుతో రామ మార్గంలో నడుస్తున్నారు." అని వ్యాఖ్యానించారు.

గవర్నర్ రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. కాగా.. అనంతరం భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి శోభయాత్రను గవర్నర్ ప్రారంభించారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శోభా యాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి కోఠి హనుమాన్ టెకడి వరకు వేలాది మంది భక్తుల ర్యాలీగా ఈ శోభయాత్ర నిర్వహించనున్నారు.

### తమిళ నాయకులు
## తమిళంలో సంతకం చేయడం లేదు..

- భాషాభిమానం ఉంటే తమిళంలో సంతకం చేయాలన్న మోడీ..
- సీఎం స్టాలిన్‌పై పరోక్షంగా విమర్శలు..

**నేషనల్‌బ్యూరో, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

హిందీ, తమిళ భాషా వివాదం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ, సీఎం స్టాలిన్‌ని ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. తమిళనాడు నుంచి తనకు అనేక మంది నాయకుల లేఖలు వచ్చాయని, వారిలో ఎవరూ కూడా తమిళంలో సంతకం చేయలేదని ప్రధాని మోడీ అన్నారు. వారు తమ భాష పట్ల నిజంగా గర్వపడితే, కనీసం తమిళంలో అయినా తమ పేర్లను సంతకంగా చేయాలని కోరారు.

''తమిళ భాష, తమిళ వారసత్వం ప్రపంచంలోని ప్రతీ మూలకు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. కొన్నిసార్లు తమిళనాడు నేతలు రాసే లేఖల్లో తమిళంలో సంతకం ఉండకపోవడాన్ని చూసి నేనే ఆశ్చర్యపోతాను. వారిలో ఎవరూ తమిళంలో సంతకం చేయరు. మనం తమిళం గురించి గర్వపడితే, ప్రతీ ఒక్కరూ కనీసం తమిళంలో సంతకం చేయాలని నేను అభ్యర్థిస్తున్నాను'' అని రామేశ్వరంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ అన్నారు.

కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యా విధానం(NEP)లోని త్రిభాషా సూత్రం వివాదంగా మారిన నేపథ్యంలో ప్రధాని మోడీ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. అధికార డీఎంకే నేతలతో పాటు సీఎం స్టాలిన్ మాట్లాడుతూ.. కేంద్రం హిందీని తమిళనాడుపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించాడు. కేంద్రం తమిళ భాష, సంస్కృతిని బెదిరిస్తోందని వాదించాడు. ఈ నేపథ్యంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. పేద కుటుంబాల పిల్లలు కూడా వైద్యులు కావాలనే వారి కలను నెరవేర్చడానికి తమిళనాడు ప్రభుత్వాన్ని తమిళ భాషలో వైద్య కోర్సులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని మోడీ కోరారు. మన దేశ యువత వైద్యులు కావడానికి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చూసుకునే మా ప్రయత్నమని, గత 10 ఏళ్లలో తమిళనాడుకు 11 కొత్త వైద్య కళాశాలలు వచ్చాయని మోడీ అన్నారు.

## తెలంగాణ హక్కుల కోసం ఒక్క అవకాశాన్ని వదులుకోం

- కృష్ణా జలాల వివాదంపై న్యాయపోరాటానికి సిద్ధమైన తెలంగాణ
- న్యాయవాదుల బృందానికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి భరోసా
- తెలంగాణ రైతుల న్యాయం కోసం బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్‌లో స్వయంగా హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో ఒక్క అవకాశాన్ని కూడా కోల్పోకుండా కట్టుబడి పని చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రోజున రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, కృష్ణా జలాల వివాదాల నేపథ్యంలో న్యాయవాదులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరగనున్న కృష్ణా జలాల వివాదంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు విచారణలో చర్చించాల్సిన అంశాలపై అధికారులతో ఆయన సమీక్షించారు.

న్యాయవాదుల బృందానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, అవసరమైతే విచారణలకు స్వయంగా హాజరవుతానని మంత్రి తెలిపారు. గతంలో తీసుకున్న వక్రీకృత నీటి కేటాయింపుల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరిగిందని, ఇప్పుడు వాటిని సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఇక గోదావరి, కృష్ణా జలాలపై రాష్ట్రం న్యాయ పోరాటానికి సిద్ధమైందని తెలుస్తోంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన 2014 తర్వాత తెలంగాణఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య సాగునీటి పంపిణీపై వాదనలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం, బనకచర్ల ప్రాజెక్టుల నిర్వహణపై అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో, సుప్రీం కోర్టులో తమ వాదనలను న్యాయబద్ధంగా వినిపించి రాష్ట్ర హక్కులను సమర్థవంతంగా రక్షిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టంగా తెలిపింది.

### మూవర్స్ అండ్ ప్యాకర్స్ ముసుగులో
# గంజాయి స్మగ్లింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

ప్యాకర్స్ అండ్ మూవర్స్ పేరిట ఇంటి సామాన్లను తరలిస్తున్నట్లు బిల్డ్ అప్ ఇచ్చి, వాస్తవానికి భారీగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను షామీర్పేట్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం నాడు ఓ ఆర్ ఆర్ వద్ద ఈ స్మగ్లింగ్ బస్తీ బట్టబయలైంది. ఈ ఘటన వివరాలను సైబరాబాద్ డీసీపీ కోటిరెడ్డి ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, బోయిన్‌పల్లికి చెందిన ప్రదీప్ కుమార్ అనే వ్యక్తి తనకు ఉన్న బొలెరో వాహనాన్ని ప్యాకర్స్ అండ్ మూవర్స్ పనులకు ఉపయోగిస్తూ ఉండేవాడు. అదే ప్రాంతానికి చెందిన సన్నీ అనే వ్యక్తి డ్రైవర్‌గా, మనీష్ కుమార్ హెల్పర్‌గా చేరారు. మార్చి 31న ప్రదీప్ కుమార్, హర్యానాకు చెందిన సాహిల్‌తో కలిసి ఒడిషా వెళ్లి, అక్కడ సుభాష్ అనే వ్యక్తి నుండి 273 కిలోల గంజాయిను ₹1.30లక్షలకే కొనుగోలు చేశారు. తర్వాత ఆ గంజాయిని హర్యానాకు తరలించాలన్న ప్లాన్‌తో తెలంగాణ మీదుగా ప్రయాణం మొదలెట్టారు. ఈ సమాచారం పక్కాగా తెలిసిన ఎస్‌ఓటీ , షామీర్పేట్ పోలీసులు కలిసి ఓఆర్ఆర్ వద్ద వాహనాన్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అందులో గంజాయి దాచినట్టుగా బయటపడింది. ఘటనకు సంబంధించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ వేగవంతం చేయండి



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖలో కీలక విజ్ఞప్తి
- తెలంగాణలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులు
- భూసేకరణలో ఆలస్యం – కేంద్రం ఆందోళన
- జాతీయ రహదారి ప్రాజెక్టులకు రాష్ట్ర సహకారం అవసరం : కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖలో కిషన్ రెడ్డి పేర్కొన్నదేమిటంటే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుండి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 2,500 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారులను నిర్మించిందని, ఇది రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుందని అన్నారు.

అంతేకాకుండా ప్రస్తుతం రూ. 12,619 కోట్ల వ్యయంతో 691.52 కిమీ పొడవున నిర్మించనున్న లేదా నిర్మించబడుతున్న 16 జాతీయ రహదారి ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు మొత్తం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమినే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి స్వాధీనం చేయిందని, ఇంకా 646.432 హెక్టార్లు మిగిలి ఉన్నాయని వివరించారు. ఇలాంటి ప్రాజెక్టులు పూర్తవుతే రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థ మెరుగుపడి, పారిశ్రామిక అభివృద్ధి , ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధించిన ఘనత మోదీ ప్రభుత్వానిదని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ చూపి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ, నిర్మాణాలను గడువులోపే పూర్తి చేసేలా సహకరించాలని కిషన్ రెడ్డి లేఖలో కోరారు.



# రైతులంటే ఎందుకంత పగ

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కూలిపోయాయి!
- కాలువల భూ సేకరణకు నిధులే లేవు
- కాళేశ్వరం ప్రాజెక్టును చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్
- ఉద్దేశపూర్వకంగా నీటి విడుదలను ఆలస్యం చేస్తున్న ప్రభుత్వం
- రైతులపై ప్రేమతో కాదు, పగతో వ్యవహరిస్తోంది కాంగ్రెస్
- ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కీలకం కాళేశ్వరం
- కాళేశ్వరం వల్లే రాష్ట్రానికి కొత్త కంపెనీలు వచ్చాయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు ప్రాజెక్టులు కూలిపోయాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలోని చిన్నకొడుర్ మండలం చౌడారం వద్ద బిక్కబండకు వెళ్లే కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం కాలువల భూసేకరణ కోసం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు.

కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, ప్రాజెక్టుల్లో నీరు ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా నీటిని విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతులపై ప్రేమతో పనిచేయాల్సిన అవసరం ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పగతో వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకు అద్భుతమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్లే పలు కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని హరీష్ రావు చెప్పారు..

## హెచ్ సీయూతరలింపు అనాలోచిత నిర్ణయం..

- హెచ్ సీయూని తరలించడం అనేది ప్రభుత్వానికి సరికొత్త సమస్యలను తెచ్చిపెట్టే నిర్ణయం.
- విద్యార్థి సంఘాలు, పర్యావరణ వేత్తలను జాతీయ స్థాయిలో చర్చలకు ఆహ్వానించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా?
- బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.



**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) తరలింపు విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయాన్ని ఆయన అనాలోచితమైనది అని వ్యాఖ్యానించారు. హెచ్ సీయూని తరలించడం అనేది ప్రభుత్వానికి సరికొత్త సమస్యలను తెచ్చిపెట్టే నిర్ణయమని ఆయన తెలిపారు. హెచ్ సీయూని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండేలా చేస్తే మంచిది అని చెప్పారు. గతంలో హెచ్ సీయూని తరలించాలని అనుకున్న ముఖ్యమంత్రి లు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ నిర్ణయాన్ని తీసుకునే ముందు మరింత ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

హెచ్ సీయూతరలింపును వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పై చేసిన ఆరోపణలపై స్పందించారు. ఏఐ ద్వారా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని ఆరోపించడం సరికాదు అని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆలోచనలు లేకుండా ఆక్షేపణలు చేయడం సరైనది కాదని ఆయన సూచించారు. జగదీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా విమర్శించారు. ప్రభుత్వం కోర్టులను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే కొందరు అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని, ఈ పరిస్థితి సరిపోలేలా లేదు అని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని కొందరు అధికారి తప్పుదారి పట్టిస్తున్నారు, దీని మీద ప్రభుత్వం గమనించాలని ఆయన సూచించారు.

చివరగా హెచ్ సీయూభూముల విక్రయాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థి సంఘాలు, పర్యావరణ వేత్తలను జాతీయ స్థాయిలో చర్చలకు ఆహ్వానించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం విద్యార్థుల, పర్యావరణవేత్తలతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన రాజ్యసభ సభ్యుడు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదు.
- ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించిన రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య.

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్టూడెంట్స్ అసోసియేషన్, అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆర్ కృష్ణయ్య. 400 ఎకరాల భూమి వేలం అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆయన ఆ తీర్పు ప్రభుత్వానికి "చెంపపెట్టు లాంటిది" అంటూ పేర్కొన్నారు.

కంచె గచ్చిబౌలి ప్రాంతంలోని యూనివర్సిటీని బుల్డోజర్లతో ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతిని ధ్వంసం చేయడం సరికాదు, ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డిమాండ్లను పరిగణలోకి తీసుకుని, 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకి అప్పగించాలని కోరారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మంచిది అవుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ అంశం తెలంగాణ రాజకీయాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### మజ్లిస్ దేశద్రోహ పార్టీ..
# బీజేపీ దేశభక్తి పార్టీ!

- కరీంనగర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించిన బండి సంజయ్
- కాంగ్రెస్ పాలన పూర్తిగా భ్రష్టుపట్టిందని విమర్శ
- ఆరు గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందని వ్యాఖ్య
- సీఎం రబ్బర్ స్టాంప్ లా మారిపోయారని విమర్శించిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పాలన పూర్తిగా భ్రష్టుపట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందని అన్నారు. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారిపోయారని, రాష్ట్ర పాలనను జన్ పథ్, గాంధీభవన్ ద్వారా నడిపిస్తున్నారని మండిపడ్డారు. మంత్రివర్గంలో ఎవరు ఉండాలో కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని, ముఖ్యమంత్రి అధికారాన్ని కాంగ్రెస్ హైకమాండ్ హస్తగతం చేసుకోవడం బాధాకరమన్నారు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారని ఆరోపించారు. పాలనపై సీఎంకు పట్టులేకపోవడానికి హెచ్‌సీయూ భూముల వ్యవహారమే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అవినీతిపాలనను అంతం చేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి మజ్లిస్ పార్టీకి ఓటేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌ను మజ్లిస్‌కు అప్పగించేందుకు ఈ రెండు పార్టీలు పోటీపడుతున్నాయని చెప్పారు. మజ్లిస్ పార్టీ దేశద్రోహ పార్టీ అయితే, బీజేపీ దేశభక్తి పార్టీ అని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా అభివర్ణించారు. హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఎవరి పక్షాన నిలవాలో ఆలోచించాలని సూచించారు. బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉందని తెలిపారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చాలా కాలం కిందటే కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ అన్నారు. చెన్నైలో డీలిమిటేషన్ సమావేశానికి ఈ రెండు పార్టీలు కలిసి హాజరయ్యాయని గుర్తుచేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కూడా కలిసి ఓటేశాయని ఆరోపించారు.

## సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం

- తులసమ్మతో సీఎం రేవంత్ ముచ్చట్లు
- దొడ్డు బియ్యం కంటే సన్నబియ్యం మెరుగన్న లబ్ధిదారులు
- ఉచిత విద్యుత్, గ్యాస్, బస్సుపై లబ్ధిదారుల స్పందన విన్న సీఎం



**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**


తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేశారు. వారి కష్టసుఖాల గురించి అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో సహపంక్తి భోజనం చేసిన సీఎం.. లబ్ధిదారు కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు తులసమ్మను ఆరా తీశారు.

దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని తులసమ్మ సమాధానమిచ్చింది. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేసింది. 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయా అని సీఎం రేవంత్ ఆరా తీశారు. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతో ఉపయోగపడుతుందని తులసమ్మ సంతోషం వ్యక్తం చేసింది.

ఇదిలా ఉండగా.. దేశంలోనే తొలిసారి రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఉగాది సందర్భంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉగాది సందర్భంగా హుజూర్‌నగర్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ స్కీమ్‌ను ప్రారంభించారు. పది మంది లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సభా వేదికపైన సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ పథకం కింద రేషన్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ప్రభుత్వం పంపిణీ చేయనుంది.

## సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ

- తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, పర్యావరణ ప్రియులని ఉద్దేశించి బహిరంగ లేఖ.
- కంచి గచ్చిబౌలి, యూనివర్సిటీని కాపాడతామని కేటీఆర్ వెల్లడి.



**Let's continue the fight to protect Kancha Gachibowli for Good!**

My dear friends,

I write to you today not as a politician, but as a fellow citizen who shares your deep love for nature and your concern for our collective future. With a heart full of admiration and gratitude, I wish to thank every student, environmentalist, journalist, public figure, and citizen who has raised their voice to protect the pristine Kancha Gachibowli forest. Your courage, resilience, and unwavering spirit have inspired an entire nation.

Together, we fought to save 400 acres of untouched green cover - a living habitat for 734 species of flowering plants, 220 species of birds, 15 species of reptiles, and 10 species of mammals. This land is not just a piece of real estate; it is a thriving, breathing ecosystem - a shield against climate change, a sanctuary for biodiversity, and a sacred gift to future generations.

**However, our fight is far from over!**

It pains me to state that the current Congress-led Telangana government has chosen to put environmental well-being on the line for the sake of selfish monetary gains. In a deeply unfortunate move,they have targeted these 400 acres of forested land under the guise of development, pushing forward a plan that amounts to nothing less than green murder. This is not progress it is plunder!

At the forefront of this noble resistance have been the students of Hyderabad Central University, who, with unmatched integrity and purpose, have led a peaceful and determined movement to preserve these lands. I salute them. I also thank the many activists, journalists, and citizens who have lent their voices and stood shoulder to shoulder with these students.

Unfortunately, instead of honoring this movement, the state government has chosen to launch a campaign of misinformation, propaganda, and intimidation. They have sought to deflect attention from their mistakes by blaming the students, casting doubt on their intentions, and even threatening to dismantle the university campus itself under the pretense of shifting it elsewhere. This is not just an attack on a university - it is an assault on democratic values, environmental rights, and our collective conscience.

Let us be clear - the students are not asking for luxuries. They are not driven by politics. They are simply asking for the forest to be protected, for 400 acres of greenery to remain untouched. And yet, the government has responded by proposing to turn the whole university into an Eco Park. We suspect this is another artificial cover-up designed to facilitate land encroachment in the name of sustainability. This narrative is misleading, manipulative, and deeply dangerous.

ven more disturbing are the reports of coercive tactics, including threats that the entire university ill be relocated if resistance continues. There is talk of offering alternate land in a non-existent Fourth City," and promises of funds that reek of bribery, not benevolence. This is the language a government that has lost its moral compass - a government that is behaving more like a real tate syndicate than a custodian of public trust.

ppeal to the people of Telangana - to every individual who cherishes our natural heritage -to e through these tactics and unite in support of the students. The Hyderabad Central University mpus, as it stands today, is a testament to harmony between knowledge and nature. It is more vironmentally sustainable and ecologically balanced than any so-called "Eco Park" the overnment is proposing.

**et us not be misled!**

et us remember that this is not just about a piece of land - it is about the very idea of sustainability, bout the future we are shaping, and the example we are setting. If we do not stand up now, we ill be answerable not only to history but to our own children.

*o the students, I stand with you.*
*o the environmentalists, I salute your passion.*
*o the people, I request your support.*


et us all come together for a joint movement to protect not just these 400 acres, but the entire niversity. Our party remains fully committed to this cause. We reiterate that we will protect the rest in Kancha Gachibowli without causing any harm to the university. We will ensure that no evelopment project comes at the cost of our environment.

urge the Telangana state government to reconsider its actions, to respect the Supreme Court's irectives, and to act in accordance with the people's will. Until this harmful land sale is ermanently withdrawn, let us continue our peaceful, powerful, and united environmental ovement.

*Vith deep respect and unwavering support,*

ours sincerely,

KTR
Vorking President
harat Rashtra Samithi



**హైదరాబాద్, ఏప్రిల్ 12(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, పర్యావరణ ప్రియులకు కేటీఆర్ బహిరంగ లేఖ రాసారు. ఇక ఇందులో తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కొత్త సమస్యలు సంభవిస్తున్నాయని.. ఈ తరుణంలో రాష్ట్ర ఆర్థిక లాభాలను పరిగణలోకి తీసుకుని పర్యావరణంపై దాడులు జరగడం చాలా దారుణ పరిస్థితిని సృష్టిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా 400 ఎకరాల పర్యావరణం ప్రమాదంలో పడడంతో పాటు 734 జాతుల మొక్కలు, 220 పక్షులు, 15 సరీసృపాలు మరియు 10 క్షీరదాల జీవ ఆవాసంని నాశనం చేసే ప్రమాదం ఉందని.. ఈ నాశనం లేకుండా ఆపడానికి మనం చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వం ఆర్థిక లాభం కోసం ప్రకృతి ధ్వంసాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పర్యావరణాన్ని నాశనం చేసే ప్రణాళికలను కొనసాగిస్తోందని.. ఇది నమ్మకానికి వ్యతిరేకమైన పరిణామాలు తీసుకురావచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) విద్యార్థులు, శాంతియుతంగా అడవి రక్షణ కోసం పోరాడుతున్నారు. విద్యార్థుల ఈ నిరసన ఉద్యమం, పర్యావరణ పరిరక్షణ పట్ల వారి అంగీకారాన్ని తెలియజేస్తోంది. అయితే, ప్రభుత్వాల వలన కొన్ని అపవాదాలు, బెదిరింపులు, ఇంకా యూనివర్సిటీని తరలించే భయాలు నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రభుత్వ రియల్ ఎస్టేట్ మనస్తత్వాన్ని సూచిస్తాయని పేర్కొన్నారు. యూనివర్సిటీని తరలించాలని చేసిన హెచ్చరికలు కూడా మర్చిపోలేదని.. దీనితో, విద్యార్థుల ఉద్యమం ఇంకా క్రమంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకుని, పర్యావరణ పరిరక్షణలో వారు పాటించాల్సిన చర్యలు చాలా అవసరం ఉందని అన్నారు. ఇక కంచి గచ్చిబౌలి, యూనివర్సిటీని కాపాడతామని కేటీఆర్ వెల్లడించారు. అంతేకాక, సుప్రీం కోర్టు ఆదేశాలను పాటిస్తూ భూమి విక్రయాలను రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశారు

# ఔట్సోర్సింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- ఏజెన్సీ రెన్యువల్ సమయం అయిపోయిందని తొలగించడం అన్యాయం
- కొత్తగా రిక్రూట్ చేసే పోస్టుల్లో అవినీతి లేకుండా పారదర్శకంగా నియమించాలి
- ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అండగా బిఆర్టియు ఉంటుంది
- జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**నర్సంపేట ఏప్రిల్ 05(ప్రజాక్షేత్రం):** నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నివర్తిస్తున్న15 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో విధులను నిర్వర్తించుటకు తీసుకోవాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. గత 20 సంవత్సరాల నుండి సి హెచ్ సి ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఎఎన్ఎం, ఎల్ టి ఎల్ ఇ, డిఆర్ఎ, ఎంఎన్ఓ, జెఎసి డబ్ల్యూ, ఎస్ జి, పిసిసి, ఇసిజి, తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ క్రింద పనిచేస్తూ విధులు నిర్వర్తిస్తూ వచ్చే చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడిపారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల మరియు జిల్లా ఆస్పత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సుమారు 150 కి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయి. అట్టి పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యువల్ సమయము అయిపోయిందనె నేపంతో మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి పరిధిలోకి రాదని విధులనుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్ గ్రేడ్ అయినా జిల్లా ఆస్పత్రిలో వీరిని కొనసాగించాలని జీవో 45, 2022 సంవత్సరంలోనే మెడికల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవోను పట్టించుకోవడంలేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పారదర్శకంగా నియమాకాలు చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయని పాత 15 మందిని కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు రావని దురుద్దేశంతో వీరిని తొలగించడం అన్యాయమని అన్నారు. జిల్లా కలెక్టర్ డీఎంఈ. స్పందించి చొరవ చూపి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి అండగా బి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మి నారాయణ, రుద్రరాపు పైడయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

**టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్**

**నాంపల్లి,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు" ఆదివారం ఉదయం రెవల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 12 వద్ద ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం ను రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందిఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ నిరుపేదలు సైతం సన్నబియంతో భోజనం చేయాలనే సంకల్పంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు.దేశ చరిత్రలో మొదటిసారిగా రాష్ట్రంలో సన్నబియం పంపిణీ చేస్తుందన్నారు.తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొకరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ ఇస్తుందన్నారు.పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అని.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు.చంద్ర రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకొని కాంగ్రెస్ ప్రభుత్వని ఆదరించాలని కోరారు.వెంకటయ్య మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్ర రెడ్డి ,కోన్రెడ్డి వెంకటయ్య మేకల రాములు,కొండల్ ఏటెల్లి వెంకటయ్య వంగూరి చంద్రయ్యా,కొత్త గోల్ల వెంకన్న, శివ కొండల్,సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం .. కమనీయం

- ముల్లోకాలు మురిసేలా సీతారాముల కల్యాణం
- పులకరించిన భక్తజనం
- భక్తి పారవశ్యంలో ఓలలాడిన శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణం
- జై శ్రీరామ్.. జై జై శ్రీరామ్ నామస్మరణలతో రాములోరిని పురవీధుల్లో ఊరేగింపు

**మధురవాడ,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** జగదానంద కారకుడు,జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు.శ్రీ విజయదుర్గా దేవి ఆలయం మరియు భక్తుల తరపున బంగారు అశోక్ కుమార్,ఝాన్సీ దంపతులు,వంకాయల సాయి కుమార్,సాయి ప్రవల్లిక దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణ వైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం విశాఖ నగరంలోని మధురవాడ ,టైలర్స్ కోలనీలో వేంచేసియున్న శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త బంగారు సుబ్బారావు లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగింది.కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఆలయ పురోహితులు శ్రీకాంత్ శర్మ పర్యవేక్షణలో వేద పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు,భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నశాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు.12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు.శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు.జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు.లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో ఓలలాడింది.తలంబ్రాల కార్యక్రమం ముగిసిన తర్వాత సీతమ్మ చీరకు,రామయ్య పంచె / ధోతితో కలుపుతూ బ్రహ్మముడి వేశారు.అనంతరం మంగళ హారతి అందించారు. బ్రహ్మముడి అనంతరం కల్యాణం ముగించుకున్న సీతారాములను వేడుకగా పల్లకీలో పురవీధుల్లో ఊరేగించారు.అనంతరం భక్తులకు పానకం,ప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు వంకాయల మారుతి ప్రసాద్,ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, తెంటు మాధవి,వట్టికుల నాగమ్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నారాయణపురం,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో,మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మండలం కేంద్రంలోని 98వ బూత్ లో, లచ్చమ్మగూడెం,పుట్టపాక,మల్లారెడ్డిగూడెం,అల్లందేవి చెర్వు గ్రామాలలో బీజేపీ జెండాలను ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1980 లో మొదలైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం నరేంద్ర మోడీ నేతృత్వంలో వరుసగా మూడుసార్లు గెలిచి,గత 11 సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,వారి స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఒబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కిలి రాజు యాదవ్ జిల్లా నాయకులు వంగరి రఘు, దాసోజు వెంకటాచారి,సంపతి సుధాకర్ రెడ్డి,ఉష్కాగుల గిరిబాబు,నందగిరి జగత్ కుమార్,బండమీది కిరణ్,కుకుడాల మహేందర్ రెడ్డి,సుర్వి వెంకటేష్‌గౌడ్,బూస శీను,ఎలిజాల శీను,నర్రి నర్సింహా,నెల్లికంటి శ్రీశైలం,చక్రిగూడూరు మంజునాథ్ రెడ్డి,బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మొగిలిపాక గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం

**వలిగొండ,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో, శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అర్చకులు కృష్ణమూర్తి శాస్త్రి, వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ రోజున శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలంత సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు.శ్రీ సీతారామచంద్ర స్వామిని కోరుకున్నారు.గ్రామ ప్రజలందరూ కళ్యాణంలో పాల్గొని సీతారామచంద్ర స్వామి వారికి తలంబ్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ముద్ధసాని రామచంద్రారెడ్డి,ముద్దసాని రాజశేఖర్ రెడ్డి,జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి, నవీన్ రెడ్డి,రఘుపతి రెడ్డి, అంజిరెడ్డి,భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మానికి ప్రతి రూపము శ్రీ రాముడు

- సింహాచలం లో శ్రీ రామ నవమి మహోత్సవాలు
- అన్న సమారాధన కి రూ.15 వేలు అందించిన గంట్ల



**సింహాచలం,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** సింహాచలం అప్పన్న పాదాల చెంత వెలసి ఉన్న అడవి వరం గ్రామం లో శ్రీ రామ నవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కొండ దిగువన కోమటి వీధి లో ఉన్న పురాతన శ్రీ సీతా రామాలయం లో సీతా రాములు కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు.సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు దంపతులు పాల్గొని సీతా రాములు ను దర్శించు కున్నారు.అలాగే చాకి రేవు కొండ వద్ద శ్రీ సీతా రాముల కల్యాణము లో స్వామి,అమ్మ వారిని శ్రీను బాబు దంపతులు దర్శించు కున్నారు.95 వార్డ్ గొల్లవిల్లివానిపాలెం లో శ్రీ సీతారాములను దర్శించుకున్నారు.ఈ సందర్బంగా ఆయా ఆలయ కమిటీ లు గంట్ల శ్రీను బాబు దంపతులు ను సాదరము గా స్వాగతించి సత్కరించారు.అన్న దానము కు రూ.15 వేలు విరాళము కోమటి వీధి లో అన్నసమారాధన కు రూ.11 వేలు,చాకి రేవు కొండవద్ద మూడు వేలు,వేరే ప్రాంతం లో మరి కొంత మొత్తం విరాళాలు అందించారు.

**ధర్మానికి ప్రతి రూపము... శ్రీ రాముడు**

ధర్మమే గొప్పదని,ఏ గొప్ప గుణం గురించి చెప్పాలన్నా శ్రీరాముడినే ప్రతిరూపంగా చూపిస్తుంది మన భారతీయ సమాజం అని ఇచ్చిన మాటకు కట్టుబడి జనరంజక పాలన సాగించిన గొప్ప ప్రజాపాలకుడు శ్రీరాముడు అని గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు.హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం,కష్టంలో కలిసి నడవాలన్నది సీతతత్వం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ధర్మ సంస్థాపన, లోక కల్యాణం కోసం ఎన్నో కష్టాలకోర్చిన శ్రీ సీతారాములు ఎప్పటికి మనందరికీ ఆదర్శం అని అందరికీ ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని తెలియజేసారు.ఆదర్శ మూర్తుల చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ పర్వదినాన్ని, రాములవారి కళ్యాణాన్ని దేశవ్యాప్తంగా వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ధర్మం,సత్యం, ప్రేమ,సంతోషాలతో కూడిన జీవన విధానానికి శ్రీరాముడు ఆదర్శమని సీతారాముల దీవెనలతో అన్నీ శుభాలు కలగాలని భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని శ్రీను బాబు ఆకాంక్షించారు.

# అంకాపూర్ లో ఘనంగా జై బాబు, జై భీమ్,జై సంవిదాన్ ముగింపు కార్యక్రమం

**ఆర్మూర్,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):** దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాలతో నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి ,ఎస్టీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి ,మునుపెల్లి సాయి రెడ్డి,మర చంద్రమోహన్,చిన్నారెడ్డిలు హాజరయ్యారు తెలిపారు. అనంతరం అంకాపూర్ గాంధీ చౌక్ వద్ద వారు మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ హిందూ,ముస్లింలపై మత చిచ్చులు పెడుతున్నారని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి 15 నెలలు చేసింది శూన్యం.రాకేష్ రెడ్డికి సిగ్గుండాలి అని అన్నారు.గత పది సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు నేను చేసిన అని అన్నారు.రూపాయి వైద్యం అని హాస్పిటల్ కు తాళం వేసి ప్రజలని మోసం చేస్తున్నారని వినయ్ రెడ్డి పేర్కొన్నారు.వినయ్ రెడ్డి,జీవన్ రెడ్డి మాట్లాడిన సంభాషణ ఉంది అంటూ పైడి రాకేష్ రెడ్డి తొమ్మిది నిమిషాల ఆడియో రిలీజ్ చేస్తానని ఆనాడు అన్నాడు.నీకు దమ్ముంటే ఆడియో రిలీజ్ చేయు.ఈ 9 సంవత్సరాలలో 9 సెకండ్లు ఆడియో,వీడియో ఉన్న రిలీజ్ చేయని ఆనాడే నేను హెచ్చరించాను.కానీ ఎటువంటి ఆడియో రిలీజ్ చేయకుండా అసత్యం ప్రచారాలు చేస్తూ నీచ రాజకీయం చేస్తున్నాడు అని అన్నారు.జీవన్ రెడ్డి ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నన్ను జైల్లో వేయిస్తావని తిరిగాడు కానీ ప్రస్తుతం జీవన్ రెడ్డి కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతున్నాడని అన్నారు.మెయిన్ రోడ్డు నుంచి పాదయాత్ర చేస్తు వాడ వాడకు వెళ్లి కరపత్రాలు పంచారు.స్థానికంగా ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్రం మంత్రి అమిత్ షా వాక్యాలు అహంకారపూరితమైనవని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మాక్లూర్ మండల కేంద్రంలో శ్రీ సీతారాముల వారికి పల్లకి సేవ



**మాక్లూర్,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):** మాక్లూర్ మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం పల్లకి సేవను ఆలయ కమిటీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పల్లకి సేవను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయి ప్రదీప్,ఉపాధ్యక్షులు బేగరీ భూషణ్,కోశాధికారి వెంకటరమణ,సభ్యులు కుదుకాల రాజు,మనోహర్, శ్రావణ్ సందీప్,నరేష్ దర్గాల, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూర్ లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**ఆలూర్,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం బీజేపీ కార్యకర్తలు,నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఆలూర్ మండలం కల్లేడి గ్రామంలో బిజెపి నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షుడు సుర శ్రీకాంత్,మాజీ మండల అధ్యక్షుడు కొత్తూరు గిరీష్, నాడిశరం మల్లయ్య,బీజేవైఎం మండల అధ్యక్షులు గంగోల్ల ప్రళయ్ తేజ్,హరీష్,డాక్టర్ అరుణ్,సుభాష్,శ్రీను, యాదగిరి,సురేష్,మల్లేష్ రాజేందర్,అఖిలేష్,అజయ్ మహేష్,ప్రణీత్ గౌడ్ కళ్యాణ్, అనిల్,శక్తి కేంద్ర ఇంచార్జ్ మోతె అశోక్,బూత్ అధ్యక్షులు మచ్చర్ల అర్జీత్,బండారి మధు, ఐలి అరుణ్,గ్రామ ఇంచార్జ్ బోడిగం నాగేష్,సీనియర్ నాయకులు బోడిగం సాయినాథ్,మీరా అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు రంగజెట్టి నవీన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అపరభద్రాద్రిగా పేరుంది ఇల్లంతకుంట ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా

**హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి**
**పట్టువస్త్రాలు,ముత్యాలతలంబ్రాలు సమర్పణ**
**జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన ఇల్లంతకుంట**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):**అపర భద్రాద్రి గా పేరొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకొని,కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తుల రామనామస్మరణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతమ్మ వారి మెడలో రామయ్య తాలిబొట్టు కట్టారు.హుజురాబాద్ ప్రజలు సుఖ సంతోషాలతో ,అష్టైశ్వర్యాలు చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,త్వరలోనే ఆలయ కమిటీతో చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,నిధులు కేటాయిస్తామని తెలిపారుభక్తులకు ఉచిత మజ్జిక పంపిణీకల్యాణానికి వచ్చే భక్తులకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ప్రణవ్.వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమంకళ్యాణానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానం చేయడం పట్ల జమ్మికుంట రైస్ మిల్లర్ల,కాటన్ఇండస్ట్రీస్,పారబాయిల్డ్ రైస్ మిల్లర్లను ఇతర దాతలను అభినందించారు ప్రణవ్.ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు.



## చౌటుప్పల్ నుంచి సంగెం వరకు డబల్ రోడ్డు నిర్మించాలి:డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ

- **బోదాసు నరేష్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు**
- **తీగుళ్ళ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి**

**చౌటుప్పల్,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చిన్నకొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ నుంచి సంగెం వరకు డబల్ రోడ్డు నిర్మించాలినీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.చౌటుప్పల్ నుంచి నిత్యం బోనగిరి కి వెళ్లే రహదారి గుంతల మయంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా గాని అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు ఇరువైపులా గుంతలు తీసి వదిలేసిన పరిస్థితి ఉంది తక్షణమే చౌటుప్పల్ నుంచి భువనగిరికి వెళ్లే రహదారిని డబుల్ రోడ్డు గా నిర్మించాలని డిమాండ్ చేశారు. చెయ్యని యెడల ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గండని లక్ష్మీపతి,నరేష్ ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి చింతల మణికంఠ,నాయకులు మేకల అభి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఖిల్లా రామాలయంలో ట్రాంజెండర్ల వివాహం

**నిజామాబాద్,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**ఖిల్లా రామాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఓ అరుదైన ఘట్టం చోటుచేసుకుంది.నిజామాబాద్ జిల్లాకు చెందిన ట్రాన్స్ జెండర్ల జంట వివాహం చేసుకున్నారు.ప్రతి ఏటా భద్రాచలం,వేములవాడ తదితర పుణ్యక్షేత్రంలో ఇది ఆనవాయితీగా వస్తుంది.కానీ ఈ ఏడాది మాత్రం తొలిసారిగా జిల్లాలో డిచ్పల్లి రామాలయంలో ట్రాంజెండర్లు వివాహం చేసుకున్నారు.దీంతో భక్తులు వీరి పెళ్లిని చూసి ఆశ్చర్యపోయిన కానీ వారు మాత్రం ఇది ఒక ట్రాంజెండర్ల ధర్మం అంటున్నారు.



## పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్**

**జమ్మికుంట,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన కల్లెపెల్లి మురళి అనారోగ్యంతో చనిపోగా మృతుడి కుటుంబానికి పిఎంకె ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో పాటు బియ్యం అందజేశారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి మురళి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు.పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ నిర్వాహకులు శనివారం రోజున మృతుడి పిల్లలకు రూ.5 వేల నగదు తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పల్లె రవి గౌడ్,గండీ రంజిత్ కుమార్ గౌడ్,బండారి శ్రీనివాస్ యాదవ్,బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**చివ్వెంల,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దారావత్ వీరన్న నాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని ఉండ్రుగొండ, వల్లభాపురం,మోదినిపురం, తిమ్మాపురం,సూర్య నాయక్ తండ,ఐలాపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లను ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని అన్నారు.సెంటర్ నిర్వాహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ,ఏపీఎం సైదయ్య,ఏఈవో లు మానస,వెంకట్ రెడ్డి,సీసీలు ఉపేందర్,వెంకన్న,శారద సెంటర్ నిర్వాహకులు, నాయకులు సమీర్,లాలూ, ఛత్రు నాయక్,లలిత్ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండ మండల పరిధిలోని గ్రామాల్లో వాడవాడలా శ్రీ రాములోరి కళ్యాణం

**వలిగొండ,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా, మండల కేంద్రం తోపాటు మండలంలోని పహిల్వాన్ పురం,రెడ్లరేపాక, కంచెనపల్లి,వెంకటాపురంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో,వర్కట్ పల్లిలో,సంగెం,అక్కంపల్లి, నాతాళ్లగూడెం,మాందాపురం, టేకులసోమారం,వెల్వర్తి లలోని రామాలయాలలో ఆదివారం శ్రీ రామనవమి పురస్కరించుకొని శ్రీ సీతా సామెత శ్రీ రామచంద్ర స్వామీ తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా,భక్తుల కనుల పండువగా వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వలిగొండలో శ్రీ రాములవారి కళ్యాణానికి స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్ రెడ్డి,వాకిటి పద్మా అనంతరెడ్డి,గుర్రం లక్ష్మా రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి,నూతి రమేష్,రేపాక ప్రదీప్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి,కుంభం వెంకటపాపి రెడ్డి,బోళ్ల శ్రీనివాస్,రామాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ లో ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

**చౌటుప్పల్,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):**


యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండు ఆవరణలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా శ్రీరామునికి నిత్యార్చనలు, పూజలు చేశారు.అనంతరం సీతారాములు కళ్యాణమండపానికి సమీపించగానే అక్కడ ఆశీనులైన వారందరూ ఒక్కసారిగా లేచి శిరస్సువంచి భక్తితో నమస్కరించారు. అనంతరం కల్యాణాన్ని కన్నులపండువుగా అర్చకులలు జరిపించారు. సీతారాముల కళ్యాణానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. భక్తులు కట్నకానుకలతో పాటు ఒడిబియ్యం సీతారామ కళ్యాణంలో సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.చౌటుప్పల్ పట్టణం ప్రాంగణమంతా శ్రీరామనామ స్మరణలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,కమిటీ సభ్యులు అన్ని పార్టీల నాయకులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**బంట్వారం ఏప్రిల్ 6(ప్రజాక్షేత్రం):** బంట్వారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి మండల అధ్యక్షులు హెచ్ మహేష్ కుమార్ ఘనంగా నిర్వహించి, పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జన సాంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ దిందాయల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరూ ఎంపీలతో మొదలైన బిజెపి పార్టీ వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం జరిగిందని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.దేశంలో జవహర్ లాల్ నెహ్రూ తర్వాత అత్యధిక కాలం పాలన చేయడంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గొప్ప ఘనత సాధించిందని తెలిపారు. తెలంగాణలో 45 సంవత్సరాల తర్వాత బీజేపీకి అవకాశం రావడం అనివార్యమని పేర్కొన్నారు.గతంలో,కాంగ్రెస్, బీఆర్ఎస్, పార్టీలు పాలనలో ఉన్నా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయాయని విమర్శించారు.ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ఇప్పుడు తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో విజయం సాధించడం గర్వకారణమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎవ్వరిని అడిగినా రానున్న రోజుల్లో అధికారంలోకి బీజేపీనేనని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని, బీజేపీని అధికారంలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కష్టపడాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీకి పదేళ్లలో వచ్చిన ప్రజావ్యతిరేకత కంటే ఎక్కువ వ్యతిరేకతను 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీ సంపాదించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

**వలిగొండ,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణ కేంద్రంలోని తొర్రూర్ క్రాస్ రోడ్ లో ఉన్న వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయడం అభినందనీయమని అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి,మండల,పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి,ఎంపిటిసి పలుసం సతీష్గౌడ్,బత్తిని లింగయ్య, సహదేవ్ గౌడ్,మండల కన్వీనర్ గరిసే రవి,బోల శ్రీనివాస్,చెరుకు శివయ్య, ఐటి పాముల రవీంద్ర,కొండూరు అజయ్ కుమార్ మైసొల్ల ప్రవీణ్ కుమార్,బత్తిని వరుణ్, బుగ్గ ఉదయ్,కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం శ్రీ సీతరాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా కీర్తన గోల్డ్ లోన్ ఆధ్వర్యంలో పులిహోర,మజ్జిగ పంపిణీ

**భద్రాచలం,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**భద్రాచలం దేవస్థానం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా భద్రాచలం ఆలయ సమీపంలో కీర్తన గోల్డ్ లోన్ వారు అక్కడికి విచ్చేసిన భక్తులకు అల్పాహారంగా పులిహోర మరియు మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సిబిఎం రఘురామ్ శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కీర్తన గోల్డ్ లోన్ కస్టమర్ దేవుళ్లకు గోల్డ్ లోన్ ఇవ్వడమే కాకుండా కస్టమర్ల కు అల్పాహారం మరియు మజ్జిగ మా వంతు సహాయంగా (ఉడత భక్తి లాగా) వారికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధు, రవి, వీరబాబు,మనోహర్, మదుకుమార్,పవన్ కుమార్, కొమరయ్య,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**చెన్నారావుపేట,ఏప్రిల్ 06,(ప్రజాక్షేత్రం):**చెన్నారావు పేట మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని గ్రామంలో శ్రీసీతారామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని నలువైపుల నుండి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తరలించి సీతారాముల కళ్యాణ వేడుకలు నిర్వహించారు గ్రామంలోని మామిళ్ళపల్లి నుండి శ్రీ రాముని విగ్రహాన్ని బుర్రి మోహన్ ఉమా దంపతులు, కొత్తపల్లి నుండి సీతాదేవి విగ్రహాన్ని సింగర బోయిన రాజు కోమల దంపతులు, గ్రామంలో ఒకవైపు నుండి లక్ష్మణుని విగ్రహాన్ని కర్దూరి రాజు కోమల దంపతులు మరొక వైపు నుండి శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని కలకోటి వీరభద్రయ్య రాధిక దంపతులు విగ్రహాలంకరణలు చేసి భాజ భజంత్రీలతో ఊరేగింపుగా గ్రామ పంచాయతీ ఆవరణలో కళ్యాణ ఉత్సవాలకు సిద్ధం చేసి ఆంజనేయస్వామి గుడిలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కళ్యాణ ఉత్సవానికి గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ఉత్సవాలలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ఉత్సవ కమిటీ సభ్యులు సిద్దన్న రమేష్,కదారి సాయిలు,మురహరి రవి,అమ్మ రాజేష్,కమిటీ బాధ్యులు బుర్రి యాదగిరి,కడారి బీరయ్య, మురహరి విజయ్,చీర అశోక్, బండి హరీష్,పల్లగొండ తిరుపతి,కాట్ల రాములు,మేడి రాజ్ కుమార్,నార్లాపురం ఐలయ్య,ఊరుగొండ కుమారస్వామి,మరాటి శీను, పోతు వీరన్న,శీలం రాజు,గుండెబోయిన బిక్షపతి,మేడి రమేష్,జన్ను నరేష్,మరాటి కుమారస్వామి, దయ్యాలా చేరలు,పోతరాజు మహేష్,బరిగెల రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

- పట్టువస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి,కరీంనగర్ సీపీ గౌస్ ఆలం.
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు

**జమ్మికుంట ఇల్లంతకుంట ఏప్రిల్ 6 (ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ ని యోజకవర్గం ఇల్లందకుంట గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది.ఈ వేడుకలో హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలిని రెడ్డి కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.అనంతరం కల్యాణ దృశ్యాన్ని భక్తులతో కలిసి తిలకించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూశ్రీరాముడు సత్యానికిధర్మానికి ప్రతీక. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి. తల్లిదండ్రులకు ఇవ్వడంలో రాముని జీవితం మార్గదర్శకం" అని అన్నారు.అలాగే ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని వసతులతో తీర్చిదిద్దతామనితెలిపారుమహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం



నిర్వహించగా వేలాదిగా వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి,కరీంనగర్ సీపీ గౌస్ ఆలం,అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్ ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దుల గుట్టని దర్శించుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నవనాతుల సిద్దుల గుట్ట లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన సందర్భంగా తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సతీసమేతంగా రాములవారిని, శివుని దర్శించుకున్నారు.ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి విచ్చేసి సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు.సిద్దుల గుట్ట మహాదేవుని దర్శించుకుని కుంకుమార్చన చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన నవసిద్ధుల గుట్ట పుణ్యక్షేత్రం వేల సంవత్సరాల నుంచి విరాజిల్లుతుంది అంతేకాకుండా తెలంగాణలోనే టెంపుల్ టూరిజానికి డెవలప్ చేస్తామని 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అసలు ఏమీ పట్టించుకోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్,నిజామాబాద్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మారా చంద్రమోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్లు పవన్ పండిట్,అయ్యప్ప శీను,డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పథకానికి సూపర్ రెస్పాన్స్.. రేషన్ షాపుల వద్ద జనం క్యూ

**తెలంగాణ బ్యూరో ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన సన్న బియ్యం పథకం ప్రజాదరణ పొందుతుంది. రేషన్‌దుకాణాల్లో సన్నబియ్యం తీసుకునేందుకు లబ్దిదారులు క్యూ కడుతున్నారు. ఉగాది పండుగ రోజున సీఎం రేవంత్ రెడ్డి హుజూర్‌నగర్‌నియోజకవర్గంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈనెల 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్‌షాపుల్లో డీలర్లు రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. మొన్నటి వరకు రేషన్‌దుకాణాల వైపు చూడని వారంతా సన్నబియ్యం పంపిణీ మొదలు కాగానే ఆగమేఘాల మీద పరుగులు పెట్టకుంటూ వస్తున్నారు. డీలర్లు రోజంతా దుకాణంలో ఉంటూ అర్హులైన వారందరికీ అందజేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షలకు పైగా కార్డులు ఉండగా 3.10 కోట్ల మంది లబ్దిదారులకు సన్న బియ్యం ఇస్తుంది. నెలకు 2 లక్షల మెట్రిక్‌టన్నులు బియ్యం రేషన్‌దుకాణాలకు సరఫరా చేసింది. ఒకటి, రెండు నెలల్లో మరో 30లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశం ఉంది.

**ఇప్పటికే సగం కోటా ఖాళీ**

సన్నబియ్యం పంపిణీ చేసినప్పటికి ఇప్పటివరకు సగం కోటా ఖాళీ అయిందని, ఈనెల 10లోగా పూర్తికావచ్చని డీలర్లు భావిస్తున్నారు. మరో విడత బియ్యం తీసుకురావాల్సి వస్తుందని, గతంలో ఉన్న కార్డులో 60 శాతం మంది తీసుకునే వారిని ఇప్పుడు వంద శాతం తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తాము బియ్యం పంపిణీ చేసేందుకు సహాయకులను పెట్టుకునే పరిస్థితి వచ్చిందని, దీంతో పీడీఎస్‌రైస్ బ్లాక్‌మార్కెట్‌కు తరలించే వీలు లేదని చెప్పారు. సన్నబియ్యం పంపిణీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 10,655 కోట్లు ఖర్చు పెడుతుండగా అందులో రాష్ట్రం వాటా రూ. 5,175 కోట్లు కాగా కేంద్రం వాటా రూ. 5,485 కోట్లు ఉంది. సన్న బియ్యం పంపిణీతో రాష్ట్ర సర్కారుపై అదనంగా రూ. 2,858 కోట్ల భారం పడనుంది.

**ఇతర సరుకుల పంపిణీకి ప్రయత్నాలు**

ప్రభుత్వం రేషన్‌దుకాణాల్లో కేవలం సన్న బియ్యంతో సరిపెట్టకుండా ఇతర నిత్యావసర సరుకులను కూడా ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా అందించనుంది. వాటికి సంబంధించి ప్రాతిపదనలు కూడా సిద్దం చేసినట్లు చేస్తోంది. ఉమ్మడి పాలనలో సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి రేషన్‌దుకాణాల ద్వారా 15 రకాలు సరుకులు పంపిణీ చేసేవారు. అదే తరహాలో ముందుగా సబ్బులు, పసుపు, కారం, నూనెలు, గోధుమలు వంటి 5 రకాలు జూన్‌నుంచి అందజేయనున్నారు.

**సామూహిక భోజనాల కార్యక్రమం**

సన్న బియ్యం పంపిణీ ప్రజల్లో విస్తృతం ప్రచారం జరిగేందుకు ప్రభుత్వం సామూహిక భోజనాలకు ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఇప్పటికే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన నియోజకవర్గంలో ఒక ఇంటికి వెళ్లి సన్న బియ్యం భోజనం చేశారు. అదే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో భోజనం చేయనున్నారు. తరువాత ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా చేపట్టనున్నారు. వీరికంటే తామేమి తక్కువ కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, బీజేపీ కార్యకర్తలు లబ్దిదారుల ఇంటికి వెళ్లి భోజనం చేయాలని పిలుపునిచ్చారు.




# బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి.బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఏం ఏం ఎన్ పరశురామ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు పీ విష్ణుకుమార్ రాజు,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ వీ ఎన్ మాధవ్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు.ఈ సందర్భంగా ఏంఎల్ ఏ విష్ణుకుమార్ రాజు పార్టీ జెండాను ఎగురవేశారు. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో అవినీతిని తొలగించడానికే బిజెపి ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుండి ఈనెల 14వ తేదీ వరకు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంత్యోదయ స్ఫూర్తితో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు పార్టీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం నాగేంద్ర, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ప్రకాష్



రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి యన్ విజయానంద రెడ్డి, బీజేపీ ఏలూరు జిల్లా ఇంచార్జి బొండాడ నరేంద్ర ప్రకాష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సుహాసిని ఆనంద్,బుద్ధ లక్ష్మీనారాయణ,బీజేపీ రాష్ట్ర సెల్ కన్వీనర్ వెంగమాంబ శ్రీనివాస బాబు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె దామోదర్ యాదవ్,పొలిమేర శ్రీనివాసరావు,దిలీప్ వర్మ, శ్రీరంగం ధనేశ్వర రావు మరియు జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్షులు,అసెంబ్లీ కన్వెనర్లు,మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

**ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**నిజామాబాద్,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):**ఆర్మూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి జెండా ను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980,ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ,అటల్ బిహారి వాజ్‌పేయి,ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.మోడీ నాయకత్వ బిజెపి పార్టీ రాబోయే కాలంలో తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని నీతికి నిజాయితీకి బిజెపి పార్టీ దిక్సూచాని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపూ రాజు,బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ శతాబ్ధి ఉత్సవాలు నేపథ్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**విశాఖపట్నం,ఏప్రిల్ 6(ప్రజాక్షేత్రం):**భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆ పార్టీ 15వార్డు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సింహాద్రిపురం `నరసింహా రావు నగర్‌లో అపోలో క్లినిక్ సహకారంతో ఏర్పాటైన ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ప్రారంభించిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ ఆశేష త్యాగాలు, పోరాటాలుతో పాటు ఒక మనిషిని వేరొక మనిషి దోపిడీ చేసే వ్యవస్థ నిర్మూలన కోసం, స్వాతంత్ర్యం సాధించడం కోసమే సీపీఐ ఏర్పడిరదన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్లవుతున్నా నేటికీ ఆకలి, దరిద్రం,దోపిడీ తప్పడం లేదని,మతం పేరిట మారణ హోమం,ఉన్మాదం,ఉగ్రవాదం, ప్రాంతీయ వివాదాలు తప్పడం లేదన్నారు.సీపీఐ నేత పడాల గోవిందు మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులకు పన్నులపై ఉన్న ప్రేమ ప్రజల సంక్షేమం పట్ల లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎన్. మధు రెడ్డి, డి. లక్ష్మణ్ రెడ్డి,టీడీపీ వార్డు అధ్యక్షులు,బుగత సత్యనారాయణ,లక్ష్మీ నరసింహ నగర్ పార్టీ అధ్యక్షులు కాళ్ల నర్సింగరావు, రావి అశోక్,వైద్యులు డాక్టర్ కీర్తి,మాలతి,రాకేష్,వైద్య సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.




# మన్నన్ పల్లి గ్రామంలో ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం.

**కొండాపూర్,ఏప్రిల్ 06 (ప్రజాక్షేత్రం):**మండల పరిధిలోని మన్నన్ పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం, వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ పెద్దలు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ రోజున శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.ప్రజలంత సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు.శ్రీ సీతారామచంద్ర స్వామిని కోరుకున్నారు.అనంతరం స్వామివారి పల్లకి గ్రామంలో ఘనంగా ఊరేగింపు చేశారు. గ్రామ ప్రజలందరూ కల్యాణంలో పాల్గొని సీతారామచంద్ర స్వామి వారికి తలంబ్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.




# షాబాద్ మండలం లోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జి భీమ్ భరత్

**షాబాద్ ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం షాబాద్ పట్టణంలో నీ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో భీమ్ భరత్ పాల్గొన్ని సర్దార్ నగర్ గ్రామంలో శ్రీ కోదండ రామ ఆంజనేయ స్వామి దేవస్థానము లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. సీత రామ పురం గ్రామంలో రామాయలం దేవస్థానంలో ఘనంగా జరుగుతున్న రాముల వారి కళ్యాణా మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, టీపిసిసి కార్యదర్శులు రామ్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ భార్గవ్ రామ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నరసింహులు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నర్సింలు, మేడి బావి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నది అగ్రహారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ.
- మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**జోగులాంబ గద్వాల,ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**గద్వాల పట్టణంలోని 1వ వార్డ్ నది అగ్రహారం శ్రీశ్రీశ్రీ అవధూత రామాలయ దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ,మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు,సీనియర్ పట్టణ,ఆయా మండల నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల వల్ల రైతు ఆత్మ హత్య

**శంకర్ పల్లి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):** మండలంలోని చిన్న శంకరపల్లి గ్రామానికి చెందిన బద్ధం హన్మంత రెడ్డి 48 సంవత్సరాలు గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడని ఇదే విషయంలో భార్య మరియు కొడుకులతో గోడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయాదని, మళ్ళీ ఇంటికి రాలేదని కనపడటం లేదని తేదీ 04.04.2025 న అతని భార్య బద్ధం అనిత ఫిర్యాదు మేరకు శంకరపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆదివారం ఉదయం స్థానికుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి చిన్న శంకర్ పల్లి లోని తన స్వంత వ్యవసాయ భూమిలో మృతునిగా పడి ఉన్నదని తెలిసి, పోలీస్ వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని వారి కుటుంబ సభ్యుల మరియు ఇతరుల సమక్షంలోనే పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం కి చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించతమైనది. మృతుడి కుటుంబ సభ్యులు, సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి ఆర్థిక కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొని చని పోయినాదని తెలుస్తున్నది. సరైన మరణ కారణం పోస్ట్ మార్టం తదుపరి నివేదిక ద్వారా తెలుసుకొని దర్యాప్తు చేస్తామని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# సీతారాముల కళ్యాణం పవిత్రమైనది

- అవతార పురుషులు పట్టాభిరామ చంద్రుడు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగిరెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**రామ నవమి సందర్భంగా వనపర్తి పట్టణంలో పలు ఆలయాలలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల విశిష్టత గురించి వివరించారు సీతారాములు అవతార మూర్తులని కొనియాడారు. వనపర్తి పట్టణంలో గల సాయి నగర్ కాలనీలో రామాలయం ఉన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వచించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులతో ముచ్చటించి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే వనపర్తి బాలానగర్ విద్యుత్ సబ్ స్టేషన్ షన్ దగ్గర గల అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి కళ్యాణం మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భక్తుల తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నిరంజన్ రెడ్డి ని శాలువా తో సత్కారించడం జరిగింది. మాజీ మంత్రి వెంట



మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, ఆవుల రమేష్, లతోపాటు బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, నీలాస్వామి, ఎర్ర శ్రీను, కిట్టు, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, గౌడ నాయక్, పెద్ద ముక్కుల రవి, రఘు బ్రదర్స్, మోహన్ యాదవ్, బంగాలి రఘు, ముద్దు, వెంకటేశ్వర గౌడ్, సుధాకర్ నాగరాజు, భాను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాముడు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం
- శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా
- కాసాల గ్రామం అంతా రామమయం

**హత్నూర ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**హత్నూర మండలంలో వివిధ గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భారీగా తరలివచ్చిన భక్తుల సాక్షిగా అర్చకులు సీతారాముల కళ్యాణం జరిపించారు. కాసాల గ్రామంలో హనుమాన్ మందిర్ వద్ద శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ స్వామివారి అమ్మవార్ల కళ్యాణం మహోత్సవం రాముల వారితో సీత మెడలో తాళి కట్టించారు. భక్తిశ్రద్ధతో ఘనంగా నిర్వహించారు హనుమాన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద పండితులతో సీతారాముల కల్యాణాన్ని వేదమంతాలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరుగుతున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబ సభ్యులతో వచ్చి అందరూ కనులారా తిలకరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలగి ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి వెంకటేశం గుప్తా, సొసైటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఏవిఆర్ ఫౌండేషన్ శరత్ చంద్ర, టీచర్ ఆమదయ్య, మల్లారెడ్డి, ప్రభు కృష్ణ, పి.నాగేష్, సుధీర్, శ్రీశైలం, కే.నాగేష్, రమేష్, తదితరులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అన్యోన్య జీవితానికి ఆదర్శం "సీతారాములు

- భార్యాభర్తల అనుబంధానికి నిలువెత్తు నిదర్శనం సీతారాముల బంధం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి
- రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**వనపర్తి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**అన్యోన్య జీవితానికి సీతారాముల బంధం అని పవిత్రమైన రామనామం నమ్ముకుంటే ధన్యులు అవుతారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని పలు దేవాలయాలలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ లా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ పేట మండల కేంద్రంలో కోదండ రామస్వామి ఆలయంలోని నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణం సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి, శారదా రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి, తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మొదటగా ఎమ్మెల్యే దంపతులు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గోపాల్ పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఎస్సై పుండరీకమును సన్మానించిన మోమిన్ పెట్ పోలీసులు

**మోమిన్ పేట ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట పోలీస్ స్టేషన్లో సంవత్సరం కాలం పాటు ఏ ఎస్సై గా విధులు నిర్వహించి మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ నుండి సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఏ ఎస్సై పుండరీకమును మోమిన్ పెట్ పోలీసులు ఘనంగా సన్మానించినారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకట్ మాట్లాడుతూ మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో ఒక సంవత్సరం కాలం పాటు ఏ ఎస్సై గా విధులు నిర్వహించి అధికారుల పోలీస్ సిబ్బంది యొక్క అభిమానాన్ని పుండరీము మన్ననలు పొందినారు.




మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో చేసిన సేవలు మర్చిపోలేనివి అని తెలిపినారు. ఇట్టి వీడ్కోలు సమావేశంలో మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మహిళా పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మున్సిపల్ అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో కన్నుల పండుగగా రామనవమి వేడుకలు.

**గోకుల్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**

**శంకర్ పల్లి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో గల 15వ వార్డు అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోకుల్ యూత్ సభ్యులందరూ కలిసి శ్రీరామనవమి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. గోకుల్ యూత్ సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప రెడ్డిగూడెం కాలనీలో గల ప్రతి ఒక్క ఇంటి సభ్యులు కాలనీలో గల హనుమాన్ మందిర్ లో శ్రీరామనవమి వేడుకలకు ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని వాళ్లు తెలిపారు. అదేవిధంగా హిందూ ప్రజలకు సంబంధించిన ఎలాంటి పండుగలు అయినా ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఐక్యతను చాటుకుం



టారని వాళ్లు తెలిపారు. ఆ శ్రీరాముని కృప కటాక్షం ప్రతి ఒక్క అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీ వాసులకే కాకుండా మున్సిపల్ ప్రజల అందరిపై ఉండాలని వాళ్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప రెడ్డి గూడెం కాలనీ ప్రజలు, గోకుల్ యూత్ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీకి సేవ చేసిన ప్రతి మహిళా కార్యకర్తలకు న్యాయం చేస్తాం

**రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**

**శంకర్ పల్లి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ పామెన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మహిళ విభాగం నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. శ్రీజ్యోతి మాట్లాడుతూ మహిళా సాధికారతకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, నేడు స్త్రీలు బయటకు వచ్చి పురుషులతో పోటీగా చదువుతూ, రాజకీయం చేస్తూ తమ విజయాన్ని సొంతం చేసుకుంటున్నారు అని, ఆధునిక కాలంలో ఆడది అబల కాదు సభల అనగా పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలరని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేయాలని, పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి మహిళా కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ, జిల్లా నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బ్లాక్ ప్రెసిడెంట్ లు, మండల్ ప్రెసిడెంట్లు డివిజన్ అధ్యక్షులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో రామ రాజ్యం రావాలంటే కెసిఆర్ వల్లనే మున్సిపల్ మాజీ చైర్మన్ వాకిటి శ్రీధర్

- అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం
- ముత్యాల తలంబ్రాలను సమర్పించిన వాకిటి శ్రీధర్

**వనపర్తి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**శ్రీరామ నవమి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని నిర్వహించిన సీతారాముల కళ్యాణం సందర్భంగా వనపర్తి పట్టణం లోని అన్ని దేవాలయాల్లో సీతారాముల వారికి వాకిటి శ్రీధర్ , రమేష్ చంద్ర తో కలిసి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేలాది మంది భక్తులు పాల్గొన్న కల్యాణాల్లో శ్రీ సీతారామ కళ్యాణం ఘణంగా జరిగింది. రామాలయం, వెంకటేశ్వర దేవాలయం, బాలాంజనేయ, కన్యకపర్మేశ్వరి, నాగవరం , మర్రికుంట ,పీర్లగుట్ట రాంనగర్ కాలనీ, రాజానగరం, జగత్పల్లి, అచ్యుతాపురం, దేవాలయాల్లో ముత్యాల తలంబ్రాలు అందచేశారు. ఈ సందర్భంగా




వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని , రామరాజ్యం రావాలని తెలంగాణలో రామరాజ్యం తేవడం కేవలం కెసిఆర్ కు మాత్రమే సాధ్యం అవుతుందని మళ్లీ కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగ్లం తిరుమల్ ఆవుల రమేష్, మారం బాలీశ్వరయ్య, విశ్వనాథం, కలకొండ అనంతమ్మ, జగదీష్ తదితరులు పోల్గొన్నారు

## వ్యక్తికి చేదు అనుభవం ఇంజక్షన్ వికటించి బాధితుడికి ఆగిపోయిన మలమూత్ర విసర్జన

**వనపర్తి జిల్లా పెబ్బేరులో ఘటన**



**వనపర్తి ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**ఓ వ్యక్తి కండరాలు పట్టుకున్నాయని ఆసుపత్రికి వెళ్తే, అక్కడ నర్సు ఇచ్చిన ఇంజక్షన్ వికటించింది. ప్రాణాపాయ స్థితికి చేరుకున్న రోగి గురించి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాధిత బంధువుల వివరాల ప్రకారం, వనపర్తి జాల్లాలోని కొత్తకోటకు చెందిన విద్యాసాగర్‌కు నెల రోజుల క్రితం కండరాలు పట్టడంతో పెబ్బేరులో ఓ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి ఫిజియోథెరపిస్టు పరిశీలించి, ఇంజక్షన్ ఇవ్వాలని నర్సుకు సూచించారు. ఆమె ఇచ్చిన సూది మందు వికటించి బాధితుడికి మూత్ర, మల విసర్జన నిలిచిపోయింది.

**సర్జరీ కోసం రూ.1.50 లక్షలు**

దీంతో వెంటనే విద్యాసాగర్ స్థానికంగా ఉన్న ఓ వైద్యుడిని సంప్రదించారు. పరీక్షించిన ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలోని ఓ ఆసుపత్రికి వెళ్లమని సూచించారు. అక్కడ టెస్టులు నిర్వహించిన వైద్యులు శరీరం పాయిజన్ అయ్యిందని సర్జరీ చేయాలని చెప్పారు. దీని కోసం రూ.1.50 లక్షల దాకా ఖర్చు అవుతుందన్నారు. అంత ఖర్చు భరించలేమని బాధితుడు తన ఇంటికి వచ్చారు. రోజురోజుకూ ఆయన పరిస్థితి మరింత విషమించింది. ఈ సమాచారం ఫిజియోథెరపిస్టుకు తెలియడంతో బాధితుడ్ని పెబ్బేరులోని ఆసుపత్రికి తీసుకెళ్లారు.

**బాధితుడితో ఒప్పంద పత్రం**

అక్కడ పరీక్షించిన వైద్యులు శరీరంలోని వివిధ భాగాల్లో 14 చోట్ల శస్త్రచికిత్సలు చేశారు. సర్జరీకి రూ.4 లక్షల ఖర్చు అయ్యిందని, వాటిని చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. పట్టణానికి చెందిన పలువురు కొత్తకోటలోని ఆసుపత్రికి వెళ్లి అంత మొత్తం చెల్లించలేమని వేడుకున్నారు. చివరగా రూ.30 వేల బిల్లు చెల్లించారు. మిగతా డబ్బును వివిధ వాయిదాల రూపంలో చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యం బాధితుడితో ఒప్పంద పత్రం రాయించుకుంది. బాధ్యత వహించాలని ఇంటికి వచ్చిన బాధితుడు తన బంధువులకు విషయం చెప్పగా, వారు ఫిజియోథెరపిస్టు వద్దకు వెళ్లి మీరిచ్చిన ఇంజక్షన్ కారణంగానే విద్యాసాగర్‌కు సర్జరీ జరిగిందని, అందుకు బాధ్యత వహించి న్యాయం చేయాలని ఆయనను కోరారు. దీనికి ఒప్పుకున్న ఆయన బాధితుడిని తిరిగి ఆసుపత్రికి పంపించారు. మరోవైపు ఫిజియోథెరపిస్టు నాలుగు రోజుల క్రితం తన ఆసుపత్రిపై పలువురు దాడి చేశారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## రామాలయంలో కూలిన టెంట్లు

- పలువురికి తీవ్ర గాయాలు
- టెంట్లు కూలి ముగ్గురు భక్తుల తలలు పగిలి తీవ్ర గాయాలు
- శ్రీరామనవమి సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన భోజనాలు నేలపాలు
- పాలకుర్తి మండలంలో గాలి దుమారం బీభత్సం

**జనగామ ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వల్మిడి రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేళ అపశృతి చోటు చేసుకుంది. వల్మిడి ఆలయం సమీపంలో సుడి గాలి బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల ధాటికి శ్రీరామనవమి సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఒక్కసారిగా టెంట్లు కూలడంతో భక్తులు పరుగులు పెట్టారు. దీంతో ముగ్గురు భక్తుల తలలపై టెంటు రాడ్లు పడ్డాయి. దీంతో భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.

**భోజనాలు నేలపాలు**

వారిలో గంట్లకుంట గ్రామానికి చెందిన సంధ్యరాణి, చెన్నూరు గ్రామానికి చెందిన మనుశ్రీ, వసురి మారమ్మ అనే మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్సు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాలలో తీసుకువెళ్లారు. శ్రీరామనవమి సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన భోజనాలు నేలపాలు అయ్యాయి.



## సీపీఎం జనరల్ సెక్రటరీగా ఎం.ఏ. బేబీ ఎన్నిక

**తమిళనాడు ఏప్రిల్ 06(ప్రజాక్షేత్రం):**ప్రముఖ వామపక్ష పార్టీ సీపీఎం ప్రధాన కార్యదర్శిగా కేరళ మాజీ మంత్రి ఎం.ఎ.బేబీ ఎన్నిక అయ్యారు. తమిళనాడులోని మధురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభల్లో ఆయనను పార్టీ కొత్త సారథిగా ఎన్నుకున్నారు. గతేడాది సీతారాం ఏచూరి మృతి చెందిన తరువాత సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంది. దీంతో పార్టీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్ నేత ప్రకాశ్ కారాట్ వ్యవహరిస్తూ వచ్చారు.

85మందితో కేంద్రకమిటీ ఎన్నిక

ఈ నేపథ్యంలో మధురైలో జరిగిన సీపీఎం 24వ మహాసభలు నేటితో ముగిశాయి. ఈ మహాసభ 85 మంది సభ్యులతో సీపీఎం పార్టీ కేంద్ర కమిటీని ఎన్నుకుంది. నూతన కేంద్ర కమిటీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీని ఎన్నిక చేసింది. అలాగే 18 మందితో కొత్త పొలిట్‌బ్యూరో సైతం ఎన్నుకుంది. ఈ కేంద్ర కమిటీలో 20 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. సీపీఎం ప్రధాన కార్యదర్శి పదవి రేసులో సీనియర్ నేతలు ఎం.ఎ.బేబీ, అశోక్ ధవలే, బి.వి.రాఘవులు, బృందా కారాట్, మహమ్మద్ సలీం పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే పార్టీలోని ఓ వర్గం ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్షుడైన అశోక్ ధవలేకు మద్దతు ఇచ్చినట్లు సమాచారం.

**ఎవరీ బేబీ?**

1954లో కేరళలోని ప్రాక్కుళంలో పి.ఎం. అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు ఎం.ఎ.బేబీ జన్మించారు. విద్యార్థి దశలోనే కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ప్రస్తుతం ఎస్ఎఫ్ఐ)లో చేరికతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలలో పలు స్థాయిల్లో పోరాటాలు చేశారు. పార్టీలో చాలా చురుగ్గా పనిచేశారు. 1986 నుంచి 1998 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆ తర్వాత కుందర నియోజకవర్గం నుంచి 2006 నుంచి 2016 వరకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలోనే 2006 నుంచి 2011 వరకు కేరళ విద్యాశాఖ మంత్రిగా సేవలందించారు. 2012 నుంచి సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. ఎంఏ బేబీకి భార్య బెట్టీ లూయిస్, తనయుడు అశోక్ బెట్టీ నెల్సన్ ఉన్నారు.



# మోహం మీద ముడతలు పోవాలంటే.. ఇవే టిప్స్

ముఖం అందంగా కనిపించాలని ప్రతీ ఒక్కరూ ఎదో ఒక్క ప్రయత్నం చేస్తునే ఉంటారు. వయస్సు పైబడే కొద్దీ ముఖంపై ముడతలు సమస్య ఎక్కువైపోతుంది. ఇప్పుడుఉన్న జీవన విధానంలో చిన్న వయస్సులోనే ముడతల సమస్య ఇబ్బందిపెడుతోంది. కాలుష్యం, ఒత్తిడి, పోషకాహార లోపం, ఒత్తిడి కారణంగా ముడతలు వచ్చే అవకాశం ఉంది. చాలా మంది ముడతలు తగ్గించుకోవడానికి కాస్మెటిక్ ప్రాడక్ట్స్ వాడుతారు.
నాచురల్‌గానే ముడతలను మాయం చేయడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి. అవేంటో తెలుసుకుందాం.





నేరుగా తాకే ఎండ వల్ల చర్మం అడుగున ఉండే కొల్లాజెన్ దెబ్బతిని, తరిగిపోయి ముడతలు ఏర్పడే అవకాశం ఉంది. కలబందలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. కలబదం గుజ్జును తరచూ ముఖానికి అప్లై చేసుకుంటే హైడ్రేషన్‌ను మెరుగుపరుస్తుంది. ఇది ముడతలు, ఫైన్‌లైన్స్‌ను తగ్గిస్తుంది. అలాగే..తేనెలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీరాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. చర్మంపై త్వరగా ముడతలు పడకుండా కాపాడతాయి. ముడతలను నివారించాడానికి తేనెను ముఖానికి అప్లై చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి.. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకుంటే ముడతలు తగ్గుతాయి. కొబ్బరి నూనెలో ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి పోషణ అందించడానికి తోడ్పడుతుంది. నిద్రపోయే ముందు ముఖం శుభ్రం చేసుకుని, కొద్దిగా కొబ్బరి నూనెతో ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయాలి. ఉదయం నిద్రలేచిన తర్వాత చల్లని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. ముడతలు పోగొట్టడంలో పెరుగు కూడా తన పాత్ర పోషిస్తుంది. ముఖానికి పెరుగు అప్లై చేసి, 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముడతలు మాయం అయ్యి, కాంతివంతమైన చర్మం పొందవచ్చు.



# నల్లని ద్రాక్షలో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..

నల్లని ద్రాక్ష.. ఈ పండ్లు చాలా వరకు అందరికీ తెలుసు. సహజంగా ఇవి పుల్లగా ఉంటాయని తినడానికి ఇష్టపడరు. పచ్చని ద్రాక్షపండ్లనే ఇష్టపడుతూ ఉంటారు. ఐతే నల్లద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఉన్నాయి. ఈ పండ్లు తింటే పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అవేమిటో తెలుసుకుందాం.



క్రమం తప్పకుండా తీసుకుంటే నల్ల ద్రాక్షతో పలు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు. ఈ నల్ల ద్రాక్షలో విటమిన్లు ఎ, సి, బి6, ఫోలిక్ యాసిడ్స్, సిట్రస్ యాసిడ్స్, గ్లూకోజ్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక పోషకాలు ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పండ్లు పొటాషియం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. విటమిన్ సిని కలిగి ఉండి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే నల్ల ద్రాక్షలో ఇనుము, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు జుట్టు కుదుళ్లను స్ట్రాంగ్ చేయడానికి సహాయపడతాయి. నల్ల ద్రాక్షను తీసుకోవడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపక శక్తిని మెరుగు పరుస్తుంది. మైగ్రేన్ తో బాధ పడేవారు కూడా నల్ల ద్రాక్షను తీసుకుంటే కంట్రోల్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. నల్ల ద్రాక్షను తినడం వల్ల మధు మేహాన్ని కంట్రోల్ చేసుకోవచ్చు. నల్లద్రాక్షలో ఉండే ఫైటోకెమికల్స్ గుండెలో పేరుకొనే చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి అక్కడి కండరాలకు మేలుచేస్తాయని వెల్లడైంది. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను తొలగించి, బరువు తగ్గించేందుకు కారణం అవుతాయి.



# గుడికి కురులు విరబోసుకోని వెళ్తున్నారా..?

గుడి.. ఈ ప్రాంగణాన్ని అత్యంత పవిత్రమైనదిగా మన హిందువులు భావిస్తూ ఉంటారు. సాధారణంగా ఒక మహిళ గుడికి వెళ్ళే ముందు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్నది పురాతన కాలం నుండి పూర్వీకులు కొన్ని శాస్త్రాలను రూపొందించి పెట్టారు. ఇప్పుడు ఉన్న ప్రస్తుత జీవన విధానంలో ఎన్నో మర్పులు వచ్చాయి. ఎన్నో పద్దతులు,అలవాట్లు మారాయి. ఇందులో ముఖ్యంగా మహిళలు జుట్టు విరబోసుకోని గుడికి వెళ్లడం మంచిది కాదని శాస్త్రాలు బెబుతున్నాయి..అవేంటో తెలుసుకుందాం

ఒకప్పడు మహిళలు కురులను ముడుచుకొని చక్కగా వాటి చుట్టు పువ్వులను అలంకరించుకొని గుడికి వెళ్లేవారంటా. ఇప్పడు ఉన్న పరిస్థితుల్లో చలా మంది గుడికి కురులు విరబోసుకునే వెళ్తుంటారు. జుట్టు విరబోసుకుని ఉంటే పూజలు దేవుడి అంగీకరించరు అన్న విషయం ప్రచారంలో ఉంది. అలాగే..గుడికి వెళ్ళినప్పడు మన మనసు అంతా దేవుడి మీదనే ఉండాలి. ఇక పూజలో ఉన్న సమయంలో వెంట్రుకలు విరబోసుకుని ఉంటే అవి మనల్ని ఎంతగానో ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది. కాబట్టి స్త్రీలు గుడికి వెళ్ళే ముందు వెంట్రుకలు మంచిగా జడ వేసుకుని వెళ్ళాలి. శాస్త్రాల ప్రకారం దేవుడి సన్నిదిలో చిన్న వెంట్రుక పడిన దోషంగానే పరిగనించబడుతుంది. అయితే చాలా మందికి ఎందుకు అలా చేయకూడదు అని సందేహం కలుగవచ్చు. అయితే దీనికి శాస్త్రాలలో తగు కారణాలు చెప్పబడి ఉన్నాయి. గుడిలోకి తల విరబోసుకుని వెళ్ళకూడదు అని మన ఇంట్లో కూడా తరచూ చెప్పడం మీరు గమనించవచ్చు.





# వేడిని తట్టుకునే టిప్స్

గత కొద్ది రోజుల నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారు. ఎండ అధికంగా ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే దాని బారిన పడే అవకాశం లేకపోలేదని సూచిస్తున్నారు. 'బయటకు వెళ్లేవారు గొడుగు, కళ్లద్దాలు, హెల్మెట్, గ్లౌజ్‌లు వాడాలి. తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలి. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు తాగడం ఈ సమయంలో ఆరోగ్యానికి మంచిది. ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తీసుకోవాలి. ఇంట్లో వాతావరణం చల్లగా ఉండే విధంగా చూసుకోవాలి. ఎండలోకి తప్పనిసరిగా వెళ్లేవారు సన్‌స్క్రీన్ లోషన్స్ తప్పనిసరిగా వాడాలి. ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా చూసుకోవాలి. ఉదయం 8 గంటలలోపే పిల్లలకు స్నానాలు ముగించాలి. వారికి పలుచని దుస్తులు వేయాలి. అదేవిధంగా వృద్ధుల విషయంలో కూడా అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వారు ఇంటి నుంచి బయట రాకుండా ఉండేలా చూడాలి. ఒకవేళ తప్పనిసరి అయితే, అన్ని జాగ్రత్తలు తీసుకుని వారిని బయటకు తీసుకురావాలి' ఇలా జాగ్రత్తలు తీసుకుంటే ఎండ నుంచి ఎండా వేడిమి నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు.





# హీరోయిన్స్ పాత్రలపై పూజా ఏమంటోందంటే..!

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ క్రేజ్ అందుకున్న పూజా హెగ్డే.. బాలీవుడ్‌లో ఫుల్ బిజీ అయింది. ఆ తర్వాత టాలీవుడ్ వంక కూడా చూడలేదు. ఇప్పుడు అమ్మడి చేతిలో పెద్దగా ప్రాజెక్ట్‌లు లేవు. ప్రస్తుతం బుట్టబొమ్మ పూజా హెగ్దె.. బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి 'హే జవానీతో ఇష్క్ హోనా హే' అనే సినిమాలో నటిస్తోంది. తాజాగా ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజా.. హీరోయిన్ పాత్రలపై ఘాటు వ్యాఖ్యలు చేసింది. తాను ఎన్ని సినిమాలు చేసినప్పటికీ ఆడిషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటానని చెప్పారు. "దర్శక నిర్మాతలు నటీనటులపై ఒక అభిప్రాయానికి వస్తారు. వీరు ఈ పాత్రలకు సరిపోతారన్న భావనకు వస్తారు. ముఖ్యంగా హీరోయిన్స్ గురించి ఎప్పుడూ ఒకేలా ఆలోచిస్తారు. ఒకే తరహా పాత్రలకు పరిమితం చేస్తారు. ఏదైనా పాత్రను రాసినప్పుడు దానికి వారు అనుకున్న నటి సరిపోతారనుకుంటారు. ఆమెతో పాత్రకు కావాల్సిన ఆడిషన్ చేయరు. నా దృష్టిలో ప్రతి సినిమాకు ఆడిషన్ ముఖ్యం. కొన్ని ఇండస్ట్రీల్లోనే ఇలాంటి పరిస్థితి ఉంది. కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇటీవల నేను ఓ తమిళ సినిమా కోసం ఆడిషన్‌కు వెళ్లాను. కానీ ఆ పాత్రకు నా వయసు చాలా చిన్నదని భావించి తిరస్కరించారు. నా కంటే పెద్ద నటిని తీసుకున్నారు. సినిమాను అంగీకరించిన తర్వాత పాత్రకు సరిపోలేదని తిరస్కరించే బదులు.. ముందే ఆడిషన్ చేయడం ముఖ్యం " అని చెప్పారు


# 'ఛావా' విలన్‌ను డైరెక్ట్ చేయనున్న ప్రశాంత్ వర్మ

బాలీవుడ్ లో స్టార్ హీరో విక్కీ కౌశల్ హీరోగా నటించిన సినిమా "ఛావా" ఇటీవలే హిందీలో విడుదలై పెద్ద బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది. ఈ సినిమాలో ఔరంగజేబు పాత్రలో అక్షయ్ ఖన్నా నటించారు. అతని నటనతో అందరిని ఆకర్షించాడు. తాజాగా అక్షయ్ ఖన్నా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ "హనుమాన్" సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం హనుమాన్‌కి సీక్వెల్‌గా "జై హనుమాన్" రాబోతుంది. అయితే, ప్రశాంత్ వర్మ "హనుమాన్ 2"" సినిమాతో పాటు "మహాకాళి" సినిమాని కూడా దర్శకత్వం వహిస్తున్నారు. "మహాకాళి" సినిమా బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాల ఆధారంగా, మహాకాళి అమ్మవారి చుట్టూ అల్లుకున్న కథతో తెరకెక్కుతున్నట్లు చిత్రబృందం తెలిపారు. తాజాగా ఈ సినిమాలో "ఛావా" నటుడు అక్షయ్ ఖన్నా నటించబోతున్నారు. ఆర్కేడీ స్టూడియోస్ నిర్మించిన ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది.



# తన నెక్స్ట్ మూవీపై హింట్ ఇచ్చిన ఎన్టీఆర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ "దేవర" సినిమాతో భారీ హిట్టు కొట్టాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ "వార్", "డ్రాగన్" సినిమాల షూటింగ్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. ప్రముఖ ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మించిన "మ్యాడ్" సూపర్ హిట్టు కావడంతో.. శుక్రవారం సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కి ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. తన నెక్స్ట్ సినిమా గురించి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. నాగ వంశీ నిర్మాతగా తాను ఒక సినిమాలో నటించబోతున్నాను. ఇది చాలా పెద్ద సినిమా అని ఎన్టీఆర్ చెప్పారు. గతంలో ఎన్టీఆర్ – నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్ లో సినిమా వస్తుంది అని వార్తలు వచ్చాయి. అయితే నాగ వంశి కూడా ఒక ఇంటర్వ్యూ లో నెల్సన్ డైరెక్షన్ లో ఎన్టీఆర్ సినిమా ఉంటుంది అని చెప్పారు. తాజాగా ఎన్టీఆర్ కూడా నాగవంశీ తో సినిమా చేస్తున్నాను హింట్ ఇవ్వడంతో ఆ వార్త నిజమే అని అందరూ అంటున్నారు. త్వరలోనే ఎన్టీఆర్, నెల్సన్ కాంబినేషన్ లో సినిమా రాబోతుంది.



# నెం.1గా ఉండటం అంత ఈజీ కాదు

మిల్కీ బ్యూటీ తమన్నా తెలియని వారెవరుంటారు. దక్షిణాదితో పాటు ఉత్తరాదిలో కూడా అమ్మడికి భారీ ఫ్యాన్ బేస్ ఉంది. 2005లో 'చాంద్ సా రోషన్ చెహ్రా' సినిమా తమన్నా సినీ అరంగేట్రం చేసింది. ఆమె వెండితెరకు పరిచయమై ఇప్పటికి 20 ఏళ్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం తమన్నా 'ఓదెల-2'తో మరోసారి ప్రేక్షకులను పలకరించడానికి రెడీ అవుతోంది. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ.. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది.

"నా 21వ పుట్టినరోజు నాడు జరిగిన ఒక సంఘటన ఏమాత్రం మర్చిపోలేను. పుట్టినరోజు సందర్భంగా షూటింగ్స్ నుంచి బ్రేక్ తీసుకుని ఇంట్లోనే ఉన్నా. అప్పుడు నాపై పత్రికల్లో ఒక ప్రత్యేక కథనం వచ్చింది. 'తమిళంలో నంబర్ 1 నటి' అనేది అందులోని సారాంశం. అది చదువుతూ నేను కన్నీళ్లు పెట్టేసుకున్నా. త్వరగా ఆ స్థాయికి చేరుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. నంబర్ 1 స్థానానికి వెళ్లాక.. అక్కడే కొనసాగడం అంత సులభం కాదనిపించింది. అదొక బాధ్యతగా తీసుకున్నా. ప్రేక్షకులను అలరించే విధంగా సినిమాలు చేయాలని అనుకున్నా. ఈ స్థాయికి చేరుకున్నా" అని ఆమె వివరించారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330